## కాంగ్రెస్‌వి చిల్లర రాజకీయాలు

**బీఆర్ఎస్ నాయకులు**



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

చందూర్, నవంబర్ 11: సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంటే కాంగ్రెస్ నాయకులు చిల్ల రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. శనివారం వారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గతంలో కొందరు నాయకులు సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి వెంట ఉండి చిల్లర నోట్ల కోసం పార్టీలు మారారని విమర్శించారు. నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు పోచారం శ్రీనివాసరెడ్డి అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎక్కడి నుంచో బాన్సువాడకు వచ్చి చిల్లర రాజకీయాలు చేస్తామంటే ఊరుకునేది లేదని పరోక్షంగా ప్రతిపక్ష పార్టీలను హెచ్చరించారు. అభివృద్ధి చూసి ఓర్వలేక ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాన్సువాడ నుంచి పోచారం శ్రీనివాసరెడ్డికి అన్ని వర్గాల నుంచి విశేష మద్దతు లభిస్తోందని, ఆయనను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలోఎంపీపీ భర్త రాంరెడ్డి, ఎంపీటీసీ శ్యామ్‌రావు, బీఆర్ఎస్ మండల, గ్రామ అధ్యక్షులు అంబర్ సింగ్, ప్యారం అశోక్, సర్పంచులు కర్లం సాయారెడ్డి, బొడ్డోళ్ల సత్యనారాయణ, దాసరి గంగారాం, దేవీసింగ్, రవి, సంజీవ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సుంకినిలో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి



టాక్లీలో మాట్లాడుతున్న ఎంపీ బీబీపాటిల్

# సంక్షేమంలో తెలంగాణ నంబర్‌వన్

- కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మొద్దు
- ఎన్నికల ప్రచారంలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

కోటగిరి, నవంబర్ 11 : సీఎం కేసీఆర్ సహకారంలో వేల కోట్ల నిధులు తీసుకొచ్చి బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, ప్రతి పల్లె అభివృద్ధి చెందిందని, సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పొతంగల్ మండలం సుంకిని, కొల్లూర్, పీఎస్ఆర్ నగర్, సోంపూర్, టాక్లీ, హెగ్డోలి, భాకర్‌ఫారం, కారేగాం, చేనత్‌నగర్, హంగర్గాఫారం, తిర్మలాపూర్‌లో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం గా నిర్వహించారు. స్పీకర పోచారానికి గ్రామాల్లో మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాయమాటలు చెబుతూ ఓట్ల కోసం వస్తున్నారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. రేవంత్‌రెడ్డి ఓ దొంగ అని మండిపడ్డారు. కర్ణాటకలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు అక్కడి ప్రజలకు మాయమాటలు చెప్పి చేతకాని పథకాలను హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే చేతులు ఎత్తేశారని గుర్తు చేశారు. అక్కడ అమలు చేయని పథకాలు, ఆరు గ్యారంటీలు ఇక్కడ తెలంగాణలో అమలు చేస్తారా అని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకా అన్ని వర్గాలకు మేలు చేసే సంక్షేమ పథకాలు అమలు చేస్తారని తెలిపారు. మ్యానిఫెస్టో గురించి వివరించారు.



బీఆర్ఎస్‌లో చేరిన ఉప సర్పంచ్‌కు గులాబీ కండువా కప్పిన పార్టీలోకి ఆహ్వానిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

**స్పీకర్ కృషితోనే బాన్సువాడ అభివృద్ధి : ఎంపీ బీబీ పాటిల్**

సీఎం కేసీఆర్ దగ్గర నుంచి వేల కోట్లు నిధులు తీసుకొచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నేడు స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి బాన్సువాడను ఒక అద్దంలా తయారు చేశారని ఎంపీ బీబీపాటిల్ అన్నారు. టాక్లీలో ఆయన మాట్లాడుతూ.. పోచారం శ్రీనివాసరెడ్డి నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడని, అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తాడని, ప్రజల మనిషి పోచారం అని అన్నా రు. కారు గుర్తుకు ఓట్లు వేసి పోచారాన్ని భారీ మెజార్టీతో గెలపించాలని విజ్ఞప్తి చేశారు.

**బీఆర్ఎస్‌లో చేరిన టాక్లీ ఉప సర్పంచ్**

పొతంగల్ మండలం టాక్లీ గ్రామ ఉప సర్పంచ్ బలరాం స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. స్పీకర్ టాక్లీలో బలరాంను గులాబీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరానని ఉప సర్పంచ్ బలరాం అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి, సర్పంచులు మాధవ్‌రావు, నాగరాణీ సంపత్, భాగ్యలక్ష్మీనాగరాజుగౌడ్, శాంతాబాయి దిగంబర్‌పటేల్, జ్యోతి, గౌతంకుమార్, ఎజాజ్‌ఖాన్, ఎంపీటీసీలు సాయిలు, అనంతవిఠల్, ఉమారాంబాబు, కేశ వీరేశం, గంగాధర్‌పటేల్, మాజీ వైస్ ఎంపీపీ వల్లెపల్లి శ్రీనివాస్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సిరాజ్, కిశోర్‌బాబు, ఏఎంసీ హమీద్, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# పోచారానికి మద్దతుగా ముమ్మర ప్రచారం

- ఊరూరా బ్రహ్మరథం..
- కారు గుర్తుకు ఓటు వేసి పోచారం శ్రీనివాసరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థన

బాన్సువాడ రూరల్/బాన్సువాడ/నస్రుల్లాబాద్/రుద్రూర్/వర్ని, నవంబర్ 11 : బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా బాన్సువాడ మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి పోచారాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ నీరజ, జడ్పీటీసీ సభ్యురాలు పద్మ, ఏఎంసీ చైర్మన్ నర్సింహులు, బీఆర్ఎస్ మండలాధ్యక్ష, కార్యదర్శులు మోహన్ నాయక్, రాజేశ్వర్ గౌడ్, బుడ్మి సొసైటీ చైర్మన్ గంగుల గంగారాం, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బాన్సువాడలో నిర్వహించిన ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ గంగాధర్, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, వినయ్‌కుమార్, బీఆర్ఎస్ వార్డు నాయకులు కిరణ్‌కుమార్, రాజు, నర్సింహాచారి, జలపతిరెడ్డి, వాహబ్, మీరా, విఠల్ రెడ్డి, సత్యం చారి, రామాచారి, గంట్యాల బాలకృష్ణ, ఖయ్యుం, ఖలీల్, రమేశ్, ఉదయ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్ మండలంలోని 17 గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ గ్రామాల అధ్యక్షుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నస్రుల్లాబాద్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మాజిద్, విండో చైర్మన్ గంగారాం, ఎంపీటీసీ సభ్యుడు నారాయణరెడ్డి, నాయకులు మహేందర్, రాజిరెడ్డి, పవన్ గౌడ్, వెంకన్న, జగన్, సాయిరాం, రాజు, సాయిలు తదిరులు పాల్గొన్నారు. రుద్రూర్ మండలం అక్బర్‌నగర్‌లో నిర్వహించిన ప్రచారంలో పార్టీ గ్రామాధ్యక్షుడు కిష్టయ్య, కార్యదర్శి థామస్, అక్బర్‌నగర్ మాజీ సర్పంచ్ రామాగౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన సంజీవ్, మాజీ ఉప సర్పంచ్ శంకర్, మేరాజ్, రజాక్, హన్మంత్‌రావు దేశాయి, లక్ష్మణ్, చిలపల్లి సాయిలు, గంగారాం తదితరులు ఉన్నారు. వర్ని వైస్ ఎంపీపీ దండ్ల బాలరాజు ఆధ్వర్యంలో పోచారానికి మద్దతుగా వడ్డేపల్లి గ్రామంలోని ప్రచారం నిర్వహించారు. ప్రచారం ఉప సర్పంచ్ కంది కృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యుడు కరీం, బీఆర్ఎస్ నాయకులు మోహన్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.



తాడ్కోల్ ప్రచారం నిర్వహిస్తున్న బుడ్మి సొసైటీ చైర్మన్ గంగారాం







బాన్సువాడలోని 13 వార్డులో, మైలారం గ్రామంలో, వడ్డేపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## సైదపూర్‌సర్పంచ్ బీఆర్ఎస్‌లోనే



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వర్ని, నవంబర్ 11 : తనతోపాటు గ్రామస్తులంతా కాంగ్రెస్‌లో చేరినట్టు తప్పుడు ప్రచారం జరుగుతున్నదని, తామంతా బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు సైదపూర్ సర్పంచ్ రేణుక స్పష్టం చేశారు. గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమె మాట్లాడారు. తనపై మాజీ సర్పంచ్ బజ్యానాయక్ తప్పుడు ప్రచారం చేస్తున్నాడని, ఆయన కాంగ్రెస్ నాయకుల ప్యాకేజీకి అమ్ముడుపోయారని ఆరోపించారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాల లబ్ధిపొంది ప్రస్తుతం కాంగ్రెస్ పాట పాడడం సిగ్గుచేటని విమర్శించారు. తమ గ్రామంలో కొంత మంది తప్ప మిగతా వారంతా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో సైదపూర్ గ్రామస్తులతోపాటు బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కల్లాలి గిరి, వెలగపూడి గోపాల్, మేక వీర్రాజు, ఎంబడి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.